Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం, 10 సెప్టెంబర్ 2024

పేజీలు: 03

## అలీసాగర్ ఒక గేటు ఎత్తి

### నీటిని బయటకు వదిలిన ఇరిగేషన్ అధికారులు.


ఎడపల్లి, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలములోని తానాకాలన్ గ్రామంలో గల అలీ సాగర్ రిజర్వాయర్ ఒక గేటును, ఎగువ ప్రాంతంలో కొన్ని రోజులు కూరుస్తున్న భారీ వర్షాలకు, వరద నీరు వచ్చి చేరడం తో ఇరిగేషన్ అధికారులు డి ఈ లోక్య నాయక్, ఏ ఈ ఈ రాజ్యలక్ష్మి సోమవారం రిజర్వాయర్ ఒక గేటు ఎత్తి, నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. 400 క్యూసెక్కుల నీటిని బయటకు వచ్చినట్లు వారు తెలిపారు. దిగువ ప్రాంతం పరివాహ ప్రాంతంలో పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని, ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## నాసిరకంగా పనులు చేసి నిధులు కాజేశారు





మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 09

పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలతో కొట్టు మిట్టాడుతుందని ప్రభుత్వం 21 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా మాక్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేసి నిధులు కాజేశారు.మూడు ఏసీ లకు గాను రెండు ఏసీ లు బిగించారు. ఎలక్ట్రీషియన్ పనులు నామమాత్రంగా చేశారు. బాత్రూమ్ లో మరమత్తులు సరిగా చేయలేదు. పిహెచ్సి మెయిన్ డోర్ తొలగించి కొత్త డోర్ బిగించాలని వైద్య సిబ్బంది చెప్పిన వారి మాటలు వినకుండా కాంట్రాక్టర్ తనకు నచ్చినట్టు గా పనులు చేసి నిధులు కజేశారు. మెయిన్ వైర్ కొత్తది పెట్టాలని చెప్పిన వినకుండా అడ్డగోలుగా పనులు చేసి నిధులు కజేశారు. అధికారుల పర్యవేక్షణ లోపల వల్లే కాంట్రాక్టర్ తనకు ఇష్టం వచ్చినట్టుగా పనులు చేసుకొని నిధులు కజేసారని గ్రామస్తులు వాపోయారు. ఉన్నత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై మరియు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాళోజి నారాయణరావు సేవలు మరువలేనివి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సూర్య మెజార్ న్యూస్, సెప్టెంబర్ 09



కవి కాళోజి నారాయణరావు సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆశీష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాలేజీ చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ రాజారామ్, డివైస్ ఓ జగన్నాథం, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కమిటీ భూమి కబ్జా చేస్తే ఊరుకునేది లేదు : బిఆర్ఎస్ పార్టీ

బిక్కనూర్, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలో గతంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 10 గుంటల స్థలాన్ని కబ్జా చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంబాల్ల మల్లేశం హెచ్చరించారు. సోమవారం కబ్జాకు గురైన గ్రామాభివృద్ధి కమిటీ కొనుగోలు చేసిన స్థలాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., అప్పట్లో బండి రాములు సర్పంచుగా ఉన్న సమయంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శనిశెట్టి వెంకటేశం ఆధ్వర్యంలో ప్రజల నుండి డబ్బులు జమ చేసి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి 1019 సర్వే నంబర్ లో 10 గుంటల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పుడు అట్టి స్థలంలో ఇతర వ్యక్తులు కడీలు పాతి కబ్జా చేయాలని చూస్తున్నారని, గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ అఖిలపక్ష నాయకులకు పూర్తి మద్దతు ఇస్తుందని, ఈ విషయంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి స్థలాన్ని కాపాడుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బోండ్ల రామచంద్రం, అందే మహేందర్ రెడ్డి, తునికి వేణు, సరస్వతి ప్రభాకర్, శ్రీనివాస రెడ్డి, దప్పు రవి, ఉప్పరి సాయిలు, జేపీ వెంకట్ గౌడ్, ముదాం సత్తయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ని అభినందించిన మున్సిపల్ చైర్పర్సన్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 09



ఆటో వాల శ్రమదానం చేసిన సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక అశోక్ నగర్ రైల్వే గేట్ వద్ద గుంతలు ఏర్పడ్డాక కామారెడ్డి పాత పట్టణం నాకు చెందిన నిత్యం రాకపోకలు జరుగుతున్నాయి. గుంతల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గుర్తించిన ఆటో డ్రైవర్ హజరత్ అలీ రోడ్డుపై గుంతలను ఇటుకలతో పూడ్చాడు. ఆటో డ్రైవర్ చేసిన పనిని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం హిందుప్రియ అభినందించారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తెలిపారు. అశోక్ నగర్ గుంత విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. వెంటనే స్పందించిన షబ్బీర్ అలీ అశోక్ నగర్ లో 18 వ వార్డు మున్సిపల్ చైర్ పర్సన్ వెళ్లి అక్కడ పర్యటించి సమస్యను మున్సిపల్ అధికారులు రోడ్డు గుంతను పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్ పాత మూర్తి, చాట్ల వంశీ, పిడుగు మమత, సాయిబాబా, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

- సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు గురించి అవగాహన..
- 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.
- ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి.
- మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు.

(వివరాలు లోపలి పేజీలో....)

# మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు

**బోధన్, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్**

సాలూర మండల కేంద్రంలోనీ సాయినగర్ కాలనిలో పోతుగంటి వీరయ్య నివాసం గ్యాస్ సిలిండర్ పేలడంతో వారి నివాసం దగ్ధమై సర్వం కోల్పోవడం జరిగింది. వారికి సహాయం చేసే ప్రయత్నంలో చాకలి సురేష్ కాళ్లు కాలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం సంఘ అధ్యక్షులు అల్లే జనార్దన్ మాట్లాడుతూ., వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున కాంగ్రెస్ కార్యకర్తలు మరియు సహకార సంఘం ద్వారా దాదాపుగా 25000/- రూపాయలు ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా నివాసం కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని మరియు గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగేపు భూమయ్య, వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి డైరెక్టర్లు గంటె హెూట్లప్ప, కర్నాటి రామకృష్ణ, బచ్చు సాయిలు, మేత్రి లింబయ్య,సురేష్ పటేల్, లోకపు లక్ష్మణ్, మైదాపు నాగరాజు, స్వామి గౌడ్, సోక్కం రవి, బుద్దె లక్ష్మణ్, రావుల లక్ష్మన్, చాకలి లక్ష్మన్, సోక్కం బ్రహ్మారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు పెద్ద సంఖ్యలో బిజెపి సభ్యత్వం తీసుకునేలా చూడాలి.

- కామారెడ్డి జిల్లాలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి





**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 09**

కామారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో సోమవారం రోజున బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగం గా బిజెపికి సంబంధించిన అన్ని మోర్చా కార్యకలాపాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ., అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు ఉన్నారని దళిత గిరిజన బిసి ఎస్టీ తేడా లేకుండా అందరూ బిజెపి సభ్యులుగా చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా యువకులను పెద్ద సంఖ్యలో బిజెపిలో సభ్యత్వం తీసుకునేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా కలిసి బిజెపి గురించి కేంద్ర ప్రభుత్వం పథకాలు వివరించి సభ్యత్వం తీసుకునేలా చూడాలని అన్నారు. మైనార్టీల అభివృద్ధికి బిజెపికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. మైనార్టీలు కూడా బిజెపికి మద్దతు పలుకుతున్నారని వారి దగ్గరకు వెళ్లి బిజెపి సభ్యత్వం తీసుకోమని అడగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు విపుల్ జాయిన్, నాయకులు శ్రీకాంత్, వివిద మోర్చాల అధ్యక్షులు వేణు, బాలు, రాజ్ భాస్కర్, నాయకులు వెంకటి, రాజశేఖర్ రెడ్డి, ఆనందరావు, గంగారెడ్డి, నరేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేట కేజీబీవీ పాఠశాలలో కాళోజి జయంతి.

**రాజంపేట, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్** : రాజంపేట కేజీబీవీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలుగు పండితుల ఆధ్వర్యంలో కాళోజి జయంతి పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు పద్య పఠణ పోటీలు, వ్యాసరచన, ఉపన్యాసాలు, ఏకపాత్రలు, నాటికలు, పాటలు, నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ., అమ్మ భాష తెలుగు భాష వివాహారికంలో మాట్లాడుకోవాల్సిన సంద ర్భంలో కాళోజి నారాయణరావు చేసిన రచన లను ఎన్నిటినో ప్రస్తావించారు. అన్యాయాలూ, ఆధిపత్య దోరనులకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటాలు చేసిన తెలంగాణ ఉద్యమ రథసారధి కాళోజీ నారాయణ అని అన్నారు. ఆయన చేసిన తెలంగాణ ఉద్యమ బాట తదుపరి తెలంగాణ ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచాయని, ఆయన తెలం గాణ ఉద్యమ కెరటం అని, రచనా అగ్నిధార అని ఆయన సేవల కొనియాడారు.





# ప్రభుత్వ ఐటీఐ లో దరఖాస్తులు చేసుకోవాలి

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 09**



బోధన్ ప్రభుత్వ ఐటిఐ లో ఖాళీలు ఉన్న వాటికి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు తెలిపారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు చెందిన లెక్చరర్లు పాల్గొని మాట్లాడుతూ., ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు గ్రామీణ ప్రాంతాలలో ఉండే విద్యార్థులకు,యువతకు తెలియజేయాలని సూచించారు. కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, స్కాలర్షిప్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ , పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 09**

మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన అర్షాద్ అనే వ్యక్తి వద్ద నిల్వ ఉన్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ ఉప తహశీల్దార్ వినోద్ పట్టుకొని తదుపరి చర్యల నిమిత్తం మాక్లూర్ పోలీసులకు అప్పగించగా అర్షద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# ఎడపల్లి మండలంలో శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదిన వేడుకలు.

**ఎడపల్లి, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండల కేంద్రం తో పాటు వడ్డేపల్లి గ్రామంలో భక్తులు, యువకులు, గ్రామస్తులు లింగేశ్వర ఆలయం వ్యవస్థాపకులు శ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఎడపల్లిలోని ఎస్సీ హాస్టల్లో వడ్డేపల్లి యువకులు, విద్యార్థులకు బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం వడ్డేపల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు రాజు, యాదగిరి, మిర్జాపురం రాజ్ కుమార్, వడ్డేపల్లి యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గా జి రాజేందర్.

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 09**

కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గా జి రాజేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతవరకు ఇన్చార్జిగా పనిచేసిన నిత్యానందం బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లారు. మేడ్చల్ సీల్ సప్లై జిల్లా మేనేజర్ గా పనిచేసిన రాజేందర్ బదిలీపై కామారెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సివిల్ సప్లై డి ఎం రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.



## ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

**ఎం ఈ ఓ**

బిక్కనూర్, సెప్టెంబర్ 9 సూర్య మెజర్ న్యూస్



ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని మండల విద్యా వనరుల అధికారి ఎల్లయ్య చెప్పారు. సోమవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా పాఠశాలలలో మౌలిక వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, బోధన విషయంలో ఎలాంటి సమస్య ఉన్న ఉన్నత అధికారులకు తెలుపాలని సూచించారు. విద్యా సంవత్సరాన్ని సరైన సమయంలో విద్యా క్యాలెండర్ ప్రకారం నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజగంగా రెడ్డి, యాదగిరి, రాజేంద్ర ప్రసాద్, ప్రసునా దేవి, దుర్గారెడ్డి, రాంచంద్రం మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది సంపత్, పాపయ్య, సత్యం, మహేందర్, ఈశ్వర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా గొంతుక కాళోజీ జయంతి..

**ఆర్డిఓ మన్నె ప్రభాకర్**

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోనీ ఆర్డిఓ కార్యాలయం లో కాళోజీ జయంతి నీ ఘనంగా జరుపుకున్నారు. కాలోజీ చిత్రపటానికి ఆర్డిఓ మన్నె ప్రభాకర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ., కవి బలహీనుల పక్షాన ఉండాలని సామాన్యుని జీవితానికి భరోసా కలిగించాలని సామాన్యుడు ప్రభుత్వం యొక్క దమన నీతిని ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సామాన్యుడికి ప్రశ్నించే గొంతుకగా మారాలని పేర్కొన్నారు. అన్ని భాషలు, ప్రాంతాలు, అందరు సమాన గౌరవం పొందినప్పుడే సమాజ స్థాపన అని అన్నారు. ఈ కార్యక్రమానికి డి ఎల్ పి ఓ, సురేందర్, శిశు సంక్షేమ శాఖ అధికారిని సరిత, ఎంపీ ఓ ఆతినారపు ప్రకాష్, తో పాటు ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూరు తాహసిల్దార్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు.

బీర్కూర్, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండలం తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాహసిల్దార్ లత మాట్లాడుతూ., కాళోజీ తెలుగు భాషకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు గురించి అవగాహన..

రాజంపేట, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్



ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల వసతి గృహం ఎల్లారెడ్డి నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీ టీం, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ గురించి, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 87126 86094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నంబర్స్ 100, 108,1098, 1800102722, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ఇట్టి కార్యక్రమానికి కళాబృందం సభ్యులు, షీ టీం సభ్యులు, సాధన సంస్థ కోఆర్డినేటర్ కొప్పుల రవి, కళాశాల సిబ్బంది, హాస్టల్ వార్డెన్, విద్యార్థులు వారి తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నాడం జరిగింది.

## గణపతి మండపం వద్ద కుంకు అర్చన

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 09



గణపతి నవరాత్రుల సందర్భంగా మూడవరోజు గణేష్ మండపం వద్ద మహిళల చేత కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ గౌరీ సుత గణేష్ మండపం వద్ద మహిళల చేత కుంకుమ అర్చన కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రుల్లో సందర్భంగా ప్రతిరోజు మండపాల వద్ద వివిధ రూపాలలో అలంకరణలు చేపట్టడంతో పాటు, పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు, మహిళలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.



## పూజలందుకుంటున్న బొజ్జ గణపయ్య

సదాశివనగర్, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్

వినాయక చవితిని పురస్కరించుకుని ఊరు వాడ ప్రత్యేక మండపాలలో బొజ్జ గణపయ్య కొలువుదీరాడు. ఆయా గ్రామాల్లో వివిధ ఆకృతులతో మండపాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. వినాయకునికి భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఉత్సవాలలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. దీంతో ఆయా మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణము నెలకొంది. విభిన్న రూపాలలో కొలువుదీరిన గణపయ్యలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## ఎల్లారెడ్డి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సోమవారం గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి ప్రిన్సిపాల్ మాడ సావిత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ మాడ సావిత్రి కవి కాళోజి నారాయణరావు గురించి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ., కాళోజీ నారాయణరావు 1914 సెప్టెంబర్ 9వ తేదీన మడికొండ గ్రామంలో జన్మించిన కాళోజీ భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు సాహిత్య రంగాలలో ఆయన చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు అని అన్నారు. కాళోజి నారాయణరావు పద్మవిభూషణ్ గెలుచుకున్నాడని తెలిపారు. అతని విద్యార్థి రోజులలో ముఖ్యంగా పౌర హక్కులు, గ్రంథాలయ ఉద్యమం చేశారు ఉద్యమాలచే ఎక్కువగా ప్రభావితమయ్యారని తెలియజేశారు. కాళోజీవ్యక్తిత్వాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించించినట్లు పేర్కొన్నారు. హైదరాబాదు రాష్ట్ర విముక్తి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రజానీకం సమస్యల విముక్తి కోసం వారు అలుపెరగని పోరాటం, దృష్ట శక్తుల ఆగ్రహానికి గురయ్యారనీ తెలియచేశారు. అనంతరం జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పుష్ప మాట్లాడారు వారు మాట్లాడుతూ., కాళోజి తన పాఠశాల రోజుల నుండి కవిత్వం రాయడం, ప్రారంభించాడు.భగత్ సింగ్ ఉరితీతపై భావోద్వేగంగా స్పందించాడు అని పేర్కొన్నారు తెలుగు భాషకు ఎనలేని ప్రాముఖ్యతను తీసుకురావడానికి కృషి చేశారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పుష్ప, ఉపాధ్యాయురాలు దేవిక ,రాధిక, ఉపాధ్యాయ బృందం తో పాటు గిరిజన గురుకుల విద్యార్థినిలు, మరియు గిరిజన గురుకుల బాలికల పాఠశాల, మహిళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.